నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
02.

**ఐర్లాండ్ చారిత్రక విజయం**

టెస్టు హోదా పొందిన ఏడేండ్ల తర్వాత ఐర్లాండ్ క్రికెట్ జట్టు తొలిసారి విజయం సాధించింది. మార్చి 1న ముగిసిన ఏకైక టెస్టులో ఐర్లాండ్ అఫ్గానిస్థాన్‌పై గెలిచింది. అఫ్గానిస్థాన్ తొలి ఇన్నింగ్స్‌లో 155, ఐర్లాండ్ 263 రన్స్ చేయగా, అఫ్గాన్ రెండో ఇన్నింగ్స్‌లో 218 రన్స్ చేసింది. ఐర్లాండ్ 111 పరుగుల లక్ష్యాన్ని 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. రెండు ఇన్నింగ్సులు కలిపి 8 వికెట్లు తీసిన మార్క్ అడైర్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.

nipuna
Every Wednesday Free Supplement
3 ఏప్రిల్ 2024
పేజీలు 8

# 2023-24లో పన్ను జీడీపీ నిష్పత్తి ఎంతగా నమోదైంది?

**గ్రూప్-1 ప్రత్యేకం**

**1. కింది వాటిలో సరైనవి గుర్తించండి?**
ఎ. జాతీయ అటవీ విధానం- 1952
బి. 2015 నుంచి 2021 వరకు సంవత్సరాల్లో భారతదేశ అటవీ విస్తీర్ణ వృద్ధిరేటు 1.75 శాతం
సి. 2015 నుంచి 2021 సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్ర అటవీ విస్తీర్ణ వృద్ధిరేటు 6.85 శాతం
డి. తెలంగాణ రాష్ట్రంలో అటవీ విస్తీర్ణ శాతం ఎక్కువగా ఉన్న జిల్లా ములుగు
1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) ఎ, డి 4) అన్నీ సరైనవి

**2. 2001 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో స్త్రీ, పురుష నిష్పత్తి ఎంత?**
1) 999:100 2) 988:1000
3) 989:1000 4) 992:1000

**3. తెలంగాణ రాష్ట్రంలో ఏ వయస్సు జనాభా వారు ఎక్కువగా ఉన్నారు?**
1) 0-4 2) 5-14
3) 15-59 4) 60+

**4. కింది వాటిలో సరైనవి గుర్తించండి?**
ఎ. తెలంగాణ రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) అక్షరాస్యత రేటు- 58.9 శాతం
బి. భారతదేశంలో షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) అక్షరాస్యత రేటు- 66.07 శాతం
సి. తెలంగాణ రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) స్త్రీ, పురుష నిష్పత్తి- 1008:1000
డి. భారతదేశంలో షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) స్త్రీ, పురుష నిష్పత్తి- 945:1000
1) ఎ, సి, డి 2) బి, సి, డి
3) ఎ, డి 4) ఎ, బి, సి, డి

**5. మన రాష్ట్రంలో గ్రామీణ జనాభా శాతం ఎక్కువగా ఉన్న మొదటి మూడు జిల్లాలు ఏవి?**
1) ములుగు, నారాయణ పేట, మెదక్
2) ములుగు, మహబూబాబాద్, మెదక్
3) ములుగు, సిద్దిపేట, నారాయణపేట
4) ములుగు, నారాయణపేట, నాగర్‌కర్నూలు

**6. కింది వాటిలో సరైనవి గుర్తించండి?**
ఎ. తెలంగాణలో జనాభా దశాబ్ది వృద్ధి రేటు 13.58 శాతంగా నమోదయ్యింది
బి. అత్యధిక జనాభా వృద్ధి రేటు నమోదైన మొదటి రెండు జిల్లాలు రంగారెడ్డి, మహబూబ్‌నగర్
సి. అల్ప జనాభా వృద్ధి రేటు నమోదైన చివరి జిల్లాలు హైదరాబాద్, నల్లగొండ
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

**7. తెలంగాణ స్టేట్ ఎట్ ఏ గ్లాన్స్-2023 ప్రకారం 2022-23 ఆర్థిక సంవత్సరంలో ప్రస్తుత ధరల వద్ద స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తిలో వ్యవసాయ రంగంలో వచ్చిన ఆదాయాన్ని అవరోహణ క్రమంలో అమర్చండి?**
ఎ. పంటలు బి. పశు సంపద
సి. అటవీ సంపద డి. మత్స్య సంపద
1) ఎ, బి, సి, డి 2) బి, సి, డి, ఎ
3) ఎ, బి, డి, సి 4) ఎ, డి, బి, సి

**8. యూఎన్‌డీపీ ఇటీవల విడుదల చేసిన మానవాభివృద్ధి సూచికలో చివరి మూడు స్థానాల్లో ఉన్న దేశాలు ఏవి?**
1) నార్వే, స్విట్జర్లాండ్, ఐస్‌లాండ్
2) స్విట్జర్లాండ్, ఐస్‌లాండ్, నార్వే
3) స్విట్జర్లాండ్, నార్వే, ఐస్‌లాండ్
4) నార్వే, హాంకాంగ్, ఐస్‌లాండ్

**9. యూఎన్‌డీపీ ఇటీవల విడుదల చేసిన మానవాభివృద్ధి సూచీ-2023-24లో భారత్ స్థానం?**
1) 133 2) 134
3) 135 4) 136

**10. 2023-24 మానవాభివృద్ధి సూచీలో ఉన్న మొదటి 5 స్థానాల్లో ఉన్న దేశాలను అవరోహణ క్రమంలో అమర్చండి?**
ఎ. నార్వే బి. స్విట్జర్లాండ్
సి. ఐస్‌లాండ్
డి. డెన్మార్క్ ఇ. హాంకాంగ్
1) ఎ, బి, సి, డి, ఇ 2) బి, ఎ, డి, ఇ, సి
3) ఎ, బి, డి, సి, ఇ 4) బి, ఎ, సి, ఇ, డి

**11. ఇటీవల రద్దు చేసిన రూ.2 వేల నోట్లు ఎంత శాతం బ్యాంకుల్లో డిపాజిట్ల రూపంలో వచ్చింది?**
1) 97.62 2) 96.62
3) 99.03 4) 98.62

**12. లింగ అసమానత సూచీలో సరైనవి గుర్తించండి?**
ఎ. 2022లో 193 దేశాల్లో భారత్ స్థానం- 108
బి. 2021లో 193 దేశాల్లో భారత్ స్థానం- 122
సి. ఈ సూచీని 2010లో ప్రవేశ పెట్టారు
1) ఎ, సి 2) బి, సి
3) ఎ, బి, సి 4) ఏదీకాదు

**13. 2015-16లో తెలంగాణ రాష్ట్ర పూర్వపు జిల్లాల మానవాభివృద్ధి సూచీలో మొదటి 5 స్థానాల్లో ఉన్న జిల్లాలను అవరోహణ క్రమంలో అమర్చండి?**
ఎ. ఖమ్మం బి. ఆదిలాబాద్
సి. మెదక్ డి. మహబూబ్‌నగర్
ఇ. హైదరాబాద్
1) ఇ, ఎ, సి, బి, డి 2) ఎ, బి, సి, డి, ఇ
3) ఇ, బి, సి, ఎ, డి 4) ఇ, ఎ, బి, సి, డి

**14. లింగ అసమానత సూచీలో ఉన్న అంశాలను గుర్తించండి?**
ఎ. శ్రామిక మార్కెట్
బి. సాధికారత



సి. ప్రత్యుత్పత్తి ఆరోగ్యం
డి. లింగ నిష్పత్తి
1) అన్నీ సరైనవే 2) ఏదీకాదు
3) ఎ, బి, సి 4) బి, సి, డి

**15. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఆర్థిక శ్వేత పత్రం ప్రకారం రాష్ట్రంలో అన్ని రకాల రుణాల విలువ ఎంత?**
1) రూ.6,71,757 కోట్లు
2) రూ.6,61,757 కోట్లు
3) రూ.7,71,757 కోట్లు
4) రూ.6,42,757 కోట్లు

**16. కింది పథకాలను ఆ పథకాలను ప్రారంభించిన/ అమలు జరిపిన సంవత్సరాల ఆధారంగా కాలక్రమానుసారం అమర్చండి?**
ఎ. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన
బి. ప్రధాన మంత్రి స్ట్రీట్ వెండర్స్ ఆత్మనిర్భర్ నిధి
సి. దీన్‌దయాళ్ అంత్యోదయ యోజన-నేషనల్ రూరల్ లైవ్లీహుడ్ మిషన్
డి. ప్రధాన మంత్రి జనధన్ యోజన
1) డి, సి, బి, ఎ 2) ఎ, డి, సి, బి
3) ఎ, సి, డి, బి 4) సి, డి, ఎ, బి

**17. అల్ప అభివృద్ధి దేశంలోని మార్కెట్ అపరిపూర్ణతలు శ్రేష్ఠంగా ప్రతిబింబించేది?**
1) ధర మార్పులేమి
2) ఉత్పత్తి కారకాల గమనశీలతలేమి
3) ప్రత్యేకీకరణ కొరత
4) పైవన్నీ

**18. 2023-24 ఆర్థిక సంవత్సరంలో పన్ను జీడీపీ నిష్పత్తి ఎంతగా నమోదైంది?**
1) 11.7 శాతం 2) 11.6 శాతం
3) 19.7 శాతం 4) 10.3 శాతం

**19. 2024-25 మధ్యంతర బడ్జెట్‌లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి ఎంత కేటాయించారు?**
1) రూ.86,000 కోట్లు
2) రూ.87,000 కోట్లు
3) రూ.88,000 కోట్లు
4) రూ.89,000 కోట్లు

**20. తెలంగాణ రాష్ట్ర 2024-25 మధ్యంతర బడ్జెట్‌లో అభయహస్తం (ఆరు గ్యారంటీలు)కు ఎంత కేటాయించారు?**
1) రూ.51,196 కోట్లు
2) రూ.52,196 కోట్లు
3) రూ.53,196 కోట్లు
4) రూ.54,196 కోట్లు

**21. హైదరాబాద్ రాష్ట్రంలో జాగీర్దారీ విధానాన్ని రద్దు చేసిన సంవత్సరం?**
1) 1949, ఆగస్టు 15
2) 1949, జనవరి 26
3) 1950, జనవరి 26
4) 1950, ఆగస్టు 15

**22. 2011 జనాభా గణన ప్రకారం ఏ రాష్ట్రాలు/ కేంద్ర పాలిత ప్రాంతాల్లో షెడ్యూల్డ్ తెగల జనాభా లేదు?**
ఎ. పాండిచ్చేరి బి. హర్యానా
సి. కేరళ డి. మహారాష్ట్ర
1) ఎ, బి 2) బి, సి
3) సి, డి 4) ఎ, డి

**23. 2011 జనాభా గణన ప్రకారం ఏ రాష్ట్రాలు/ కేంద్ర పాలిత ప్రాంతాల్లో షెడ్యూల్డ్ కులాల జనాభా లేదు?**
ఎ. పంజాబ్ బి. చండీగఢ్
సి. నాగాలాండ్ డి. లక్షద్వీప్
1) ఎ, బి 2) ఎ, సి
3) బి, డి 4) సి, డి

**24. తెలంగాణ రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాలు ఎక్కువ శాతం ఉన్న మొదటి మూడు జిల్లాలను గుర్తించండి?**
1) మంచిర్యాల, జయశంకర్‌భూపాలపల్లి, జనగాం
2) మంచిర్యాల, జయశంకర్‌భూపాలపల్లి, ఖమ్మం
3) మంచిర్యాల, జయశంకర్‌భూపాలపల్లి, నాగర్‌కర్నూలు
4) జయశంకర్‌భూపాలపల్లి, జనగామ, మంచిర్యాల

**25. తెలంగాణ రాష్ట్రంలో షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) ఎక్కువ శాతం ఉన్న మొదటి మూడు జిల్లాలను గుర్తించండి?**
1) మహబూబ్‌నగర్, భద్రాద్రికొత్తగూడెం, ఆదిలాబాద్
2) మహబూబ్‌నగర్, భద్రాద్రికొత్తగూడెం, ములుగు
3) ములుగు, భద్రాద్రికొత్తగూడెం, మహబూబ్‌నగర్
4) మహబూబాబాద్, భద్రాద్రికొత్తగూడెం, ఆదిలాబాద్

**26. తెలంగాణ రాష్ట్రంలో పట్టణ జనాభా శాతం ఎక్కువగా ఉన్న జిల్లాలను అవరోహణ క్రమంలో అమర్చండి?**
ఎ. హైదరాబాద్
బి. మేడ్చల్ మల్కాజిగిరి
సి. రంగారెడ్డి డి. హనుమకొండ
1) ఎ, బి, సి, డి 2) ఎ, సి, బి, డి
3) ఎ, బి, డి, సి 4) ఎ, సి, డి, బి

**27. కింది వాటిలో సరైనవి గుర్తించండి?**
ఎ. హైదరాబాద్ రాష్ట్ర కౌలు వ్యవసాయ భూముల చట్టాన్ని 1950లో చేశారు
బి. హైదరాబాద్ రాష్ట్రంలో భూ గరిష్ఠ పరిమితి చట్టాన్ని 1955లో చేశారు
సి. హైదరాబాద్ రాష్ట్ర గిరిజన ప్రాంత రెగ్యులేషన్ యాక్ట్‌ను 1949లో చేశారు
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

**28. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ రాష్ట్ర లింగ నిష్పత్తి గ్రామాల్లో, పట్టణాల్లో ఎంతగా నమోదైంది?**
1) గ్రామాలు- 998:1000, పట్టణాలు- 970:1000
2) గ్రామాలు- 998:1000, పట్టణాలు- 960:1000
3) గ్రామాలు- 999:1000, పట్టణాలు- 970:1000
4) గ్రామాలు- 999:1000, పట్టణాలు- 960:1000

**29. తెలంగాణ రాష్ట్రంలో 2001 నుంచి 2011 మధ్యలో జనాభా వృద్ధి రేటు ఎక్కువగా నమోదు చేసుకున్న జిల్లాలు ఏవి?**
1) రంగారెడ్డి, హైదరాబాద్
2) రంగారెడ్డి, నల్లగొండ
3) రంగారెడ్డి, మహబూబ్‌నగర్
4) హైదరాబాద్, నల్లగొండ

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-4, | 2-2, | 3-3, | 4-4, |
| 5-1, | 6-4, | 7-1, | 8-3, |
| 9-2, | 10-4, | 11-1, | 12-3, |
| 13-2, | 14-3, | 15-1, | 16-3, |
| 17-4, | 18-2, | 19-1, | 20-3, |
| 21-1, | 22-1, | 23-4, | 24-3, |
| 25-4, | 26-1, | 27-4, | 28-3, |
| 29-3, | 30-4, | 31-1, | 32-3, |
| 33-4. | | | |

**30. కింది వాటిలో సరైనవి గుర్తించండి?**
ఎ. 2011 జనాభా గణాంకాల ప్రకారం 2001-2011లో (దశాబ్ద) తెలంగాణ జనాభా వృద్ధి రేటు- 13.58 శాతం
బి. 2011 జనాభా గణాంకాల ప్రకారం 2001-2011లో తెలంగాణ వార్షిక వృద్ధి రేటు- 1.4 శాతం
సి. 2011 జనాభా గణాంకాల ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో జనాభా వృద్ధి రేటు తక్కువగా నమోదైన జిల్లాలు- హైదరాబాద్, నల్లగొండ
1) బి, సి 2) ఎ, సి
3) ఎ, బి 4) ఎ, బి, సి

**31. 'సమగ్ర కుటుంబ సర్వే- 2014'లో సరైనవి గుర్తించండి?**
ఎ. ఈ సర్వే 2014, ఆగస్ట్ 19న జరిగింది
బి. ఈ సర్వే ప్రకారం ఎక్కువ జనాభా ఉన్న జిల్లా రంగారెడ్డి, తక్కువ జనాభా ఉన్న జిల్లా నిజామాబాద్
సి. ఈ సర్వే ప్రకారం ఎక్కువ కుటుంబాలు ఉన్న జిల్లా రంగారెడ్డి, తక్కువ కుటుంబాలు ఉన్న జిల్లా నిజామాబాద్
1) ఎ, బి, సి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి

**32. తెలంగాణ రాష్ట్రంలో యువత అక్షరాస్యత (15-24 సంవత్సరాలు)లో సరైనవి గుర్తించండి?**
ఎ. 2011లో అక్షరాస్యత రేటు- 87 శాతం
బి. ఎక్కువ అక్షరాస్యత రేటు నమోదు చేసుకున్న జిల్లా కరీంనగర్
సి. తక్కువ అక్షరాస్యత రేటు నమోదు చేసుకున్న జిల్లా మహబూబాబాద్
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, బి, సి 4) ఎ, సి

**33. ఏ కమిటీ సిఫారసులపై 1965లో వ్యవసాయ ధరల కమిషన్ ఏర్పడింది?**
1) అశోక్ మెహతా కమిటీ
2) హనుమంతరావు కమిటీ
3) వీటీ కృష్ణమాచారి కమిటీ
4) ఎల్‌కే ఝా కమిటీ

పన్నాల శ్రవణ్ కుమార్
ఎకనామిక్స్ ఫ్యాకల్టీ,
9866709280
హైదరాబాద్